జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 3-7-2024

పేజీలు :8



## కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం

# అన్ని రంగాల్లో ప్రగతి

- ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలి
- పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా కల్పించాలి
- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం ప్రతినిధి, జూలై 2 ప్రజా జ్యోతి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో సాధించిన అద్భుతమైన ప్రగతిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్ల మెంట్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో మంగళవారం ఎంపీ వద్దిరాజు మాతృభాష తెలుగులో చక్కగా మాట్లాడారు. దేశంలో చిన్న రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ ఏర్పడిన పదేళ్ల స్వల్ప కాలంలోనే గొప్పగా అభివృద్ధి చెందిన తీరును పార్లమెంట్ సాక్షిగా ఎంపీ రవిచంద్ర యావత్ దేశం ముందు సవివరంగా ఆవిష్కరించారు. 18వ లోకసభ కొత్తగా కొలువుదీరిన సందర్భంగా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రారంభోపన్యాసం

మిగతా 6లో

## రైతు బాగుంటేనే దేశ ప్రగతి

- కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మహత్యలు
- రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్

4 లో



అధికారులు, పోలీసుల అండదండలతో కొందరు దుర్మార్గులు పొలం ఆక్రమించుకొని తనకు అన్యాయం చేస్తున్నారని రైతు భోజడ్ల ప్రభాకర్ (45) తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కొందరి నాయకుల వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపారు.

చింతకాని, జూలై 2 ప్రజా జ్యోతి:

# అధికారుల నిర్లక్ష్యంతో

# రైతు ఆత్మహత్య

4 లో





సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

మృతుడి తండ్రి ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు– హరీష్ రావు

# రైతు ఆత్మహత్య ఘటన పై విచారణ

సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు ప్రభాకర్

భాద్యులపై కఠిన చర్యలు రెవిన్యూ, పోలీస్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**ఖమ్మం ప్రతినిధి, జూలై 2 ప్రజా జ్యోతి:** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటన పై విచారణ జరిపి తక్షణమే నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెవిన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బొజెడ్ల ప్రభాకర్ తన పొలం కొందరు నాశనం చేశారంటూ వారిపై పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని మనస్తాపం తో సెల్ఫీ వీడియో తీసి మంగళవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ప్రభాకర్ ఆత్మహత్య ఘటన పై మంత్రి తీవ్రంగా స్పందించారు. రైతులు పొలం పంచాయితీల కోసం ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి తుమ్మల విజ్ఞప్తి గ్రామాల్లో పొలం పంచాయితీల పై ప్రత్యేక దృష్టి సారిస్తమని, కాంగ్రెస్ పాలనలో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

# సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి





2లో

- భూముల అన్యాక్రాంతాన్ని సహించం
- రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు
- గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా
- కొత్త గా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి
- వివిధ శాఖల అధికారులతో వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి

ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు

## సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి


ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

6లో

# అధికారుల నిర్లక్ష్యంతో రైతు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

" నేను చనిపోతున్నా... నా ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఈ వీడియో ద్వారా తెలియజేయండి. వారు వెంటనే స్పందించి తన కుటుంబానికి న్యాయం చేయాలని" వీడియో ద్వారా మృతుడు విజ్ఞప్తి చేశాడు. తనకు ఉన్న పొలం సర్వే నెం. 276, 277 భూమిలో ప్రొక్లైన్, రెండు జెసిబిలతో, ట్రాక్టర్లు మరియు డోజర్లతో నా పొలాన్ని సర్వనాశనం చేశారు అని అలాంటి వ్యక్తులు నా పొలాన్ని సర్వనాశనం చేశారు. నా యందు దయచేసి సీఎం మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పంపించి రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నా అని తెలిపారు. నాకు ఈ పురుగుల మందే శరణం.. నాకు వేరే గత్యంతరం లేదు నా పొలాన్ని సర్వనాశనం చేశారు. ఎమ్మార్వో, ఎస్ఐ కు చెప్పినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది కలెక్టర్ ను కలుద్దామని వచ్చినా టైం అయిపోయిందని చెప్పారు. నాకు గత్యంతరం లేదని ఈ పురుగుమందు తప్ప వేరే ఆలోచన కూడా లేదు. సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఈ వీడియో చేరాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రైతు రాజ్యం వస్తే బాగుంటుందని అనుకున్నాను. కానీ నాకు ఎక్కడా కూడా న్యాయం జరగడంలేదని పేర్కొన్నారు. నా కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని కోరాడు. మృతుడి భార్య భోజడ్ల అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం అర్బన్ ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య అనురాధ, కూతురు శ్రీజ, కుమారుడు విద్యాభ్యాస్ ఉన్నారు. మృతదేహం గ్రామానికి వచ్చేసరికి గ్రామంలో ప్రజలందరూ కుటుంబీకులు బావురుమంటూ శోకసముద్రంలో మునిగారు. దీంతో గ్రామమంతా విషాద ఛాయలలుముకున్నాయి. పోలీస్ బలగాలు ఎలాంటి గొడవలు జరగకుండా గ్రామం అంత 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బలగాలతో మోహరించారు.



**మృతుడి భార్య ఆవేదన**

కొందరు నాయకులు, చెరువు సొసైటీ సభ్యులు మా పేరు మీద ఉన్న భూమిని ఆక్రమించుకొని భూమి మొత్తాన్ని ప్రోక్లయిన్, జేసీబీలు ద్వారా ట్రాక్టర్ తో మట్టి తీసి, చెరువులో కలిపారని మృతుడు ప్రభాకర్ ఏ అధికారికి చెప్పిన స్పందించలేదని తమ యొక్క గోడుని కలెక్టర్ కు చెప్పుకుందాం అని వెళ్లినా కానీ కలెక్టర్ లేకపోవడంతో నా భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి భార్య అనురాధ తెలిపింది. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడు తండ్రి, భార్య అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం**

రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపాలని అధికారులను ఆదేశించారు బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల**

**మృతుడి తండ్రి ఫిర్యాదు కూడా పోలీసులు పట్టించుకోవట్లేదు...**

ప్రభాకర్ తండ్రి ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు పట్టించుకోవట్లేదని మాజీ మంత్రి టిఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువైనాయని, ప్రభాకర్ చావుకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణం అన్నారు. ఎస్ఐ, ఎమ్మార్వో, కలెక్టర్ దగ్గరికి వెళ్లినా స్పందించలేదని ఆ ముగ్గురిలో ఏ ఒక్కరు స్పందించి ఉంటే ప్రభాకర్ బ్రతికి ఉండేవాడని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేస్తే, అధికారులు తప్పు చేస్తే మా దగ్గరకు తీసుకురండి అంతేగాని ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని హరీష్ రావు కోరారు.

# వ్యవసాయం పండుగలా మారాలంటే అన్నదాతను ప్రోత్సహించాలి

**మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ**

**మధిర జూలై 2 ప్రజా జ్యోతి :** వ్యవసాయం పండుగల జరగాలంటే అన్నదాతను ప్రోత్సహించాలని మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా మండల పరిధిలోని ఖమ్మంపాడు రైతు వేదిక నందు చర్చావేదిక నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకు మాత్రమే భరోసాని వర్తింపచేయాలని, మునుముందు రోజుల్లో వ్యవసాయంపై అన్నదాతల ఆశలు సన్నగిల్లకుండా ఉండాలి అంటే వ్యవసాయం చేసే రైతులకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తూ, వారు పండించిన పంటల పైన బోనస్ కూడా అందిస్తే మరింతమంది రైతులు ముందుకు వచ్చి వ్యవసాయాన్ని పండుగల మార్చుకునే అవకాశం ఉందని తెలియజేశారు రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సామినేని సురేష్, మాజీ సర్పంచ్ ముప్ప వెంకయ్య బాబు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**కూసుమంచి జూలై 02 ప్రజా జ్యోతి:** తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మీ చెంతకొస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జాప్యం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. పలు సూచనలు చేయడంతో పాటు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. వివిధ శాఖల వారీగా మంత్రి పొంగులేటి సమీక్షల వివరాలు. ఎంఆర్వోలతో పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి భూమి అన్యాక్రాంతం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి సమీక్షలో ఎం ఆర్ ఓ లను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధరణిలో పరిష్కారం కానివి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ శాఖ వారితో ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున సాగు లే న్లు, కనెక్షన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి అన్నారు. కామంచికల్, వెంకటగిరి ఏదులాపురం, నేలకొండపల్లి, కొరట్ల గూడెం సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు. వ్యవసాయ శాఖ రైతు భరోసా ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ప్రస్తుత సీజన్ కు సంబంధించి విత్తన కొరత లేకుండా చూడాలని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యాలయాలు తనిఖీ చేయండి. తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేయాలని ఎంపీడీవోలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. సమస్యలు గుర్తించి కీలకమైనవి తన దృష్టికి తేవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయించాలని ఆదేశించారు.



**ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్.**

గ్రామాల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, గుంతల సమస్య లేకుండా చూడాలని సూచించారు. నీటిపారుదల శాఖ వారితో. సాగు కాల్వలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది రానీయవద్దని అన్నారు. అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. పాఠశాలలు సందర్శించండి. తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి లోటుపాట్లు గుర్తించాలని ఎంఈఓ లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, అందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు. అంగన్వాడీల సమస్య పరిశీలిస్తా. 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ అంశం, రిటైర్డ్ అయ్యాక అంగన్వాడీ టీచర్లకు రూ. 2లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున అందజేయాలని పలువురు అంగన్వాడీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కచ్చితంగా ఈ అంశాన్ని పరిశీలిస్తానని అభయమిచ్చారు.

## దాతలకు ధన్యవాదాలు



**ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం కారేపల్లి జులై 2 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థి రామగిరి సంపత్ ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఖమ్మంలోని మమత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఐసీయూ వార్డులో చికిత్స పొందుతున్నాడు. దాతలు ఆర్థికంగా సహకరించాలని కోరగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యామిత్రులు, ప్రిన్సిపాల్స్, జూనియర్ లెక్చరర్లు, గ్రంథ పాలకులు, అతిథి అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది అందరూ స్పందించి తమకు చేతనైనంత ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తం రూ. 102632 లు మంగళవారం చికిత్స పొందుతున్న రామగిరి సంపత్ కుటుంబీకులకు ప్రిన్సిపల్ మీటకోట సింహాచలం ద్వారా అందజేశారు. ఆపదలో ఉన్న పేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేసినందుకు అందరికీ ప్రిన్సిపల్ పేరుపేరునా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రుణమాఫీ తో రైతులకు మేలు

**కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్**



**కారేపల్లి జులై 2 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన ఉమ శంకర్ అన్నారు. సింగరేణి మండలం తొడితల గూడెంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా రైతు రుణమాఫీ చేయడం హర్షణీయం అన్నారు. దీనివల్ల మండలంలో ఎంతోమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హయంలో కారేపల్లి మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఉమాశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ను దమ్ము చక్రాలతో రోడ్డుపై నడిపితే చర్యలు




**కారేపల్లి జులై 2 ప్రజా జ్యోతి:** ఎవరైనా ట్రాక్టర్లకు దమ్ము చక్రాలు బిగించుకొని రోడ్డుపై నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ ఎన్.రాజారాం హెచ్చరించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున రైతులు దుక్కులు దున్నడానికి ట్రాక్టర్లను ఉపయోగించుతున్నారు, ఆ ట్రాక్టర్లకు ఇంటి వద్ద నుండి దమ్ము చక్రాలు బిగిస్తే రోడ్డుపై ఆ చక్రాలు గీరుకపోయి, రోడ్డుపై గుంతలు పడి, రోడ్డు చెడిపోతుంది. అందుకే ట్రాక్టర్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని, ప్రజల ఆస్తులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్లను నష్టపరిచిన ట్రాక్టర్ల యజమానులపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేయడమే కాకుండా, ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది అందుబాటులో ఉండాలి



**ఖమ్మం టౌన్, జులై 2 ప్రజా జ్యోతి:** ప్రభుత్వాసుపత్రిలో 24 గంటలు సిబ్బంది ఉండేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడుతూ వాతావరణం మార్పు వల్ల వచ్చే అంటు వ్యాధులు, విష జ్వరాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో బెడ్స్ లేక పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఒక బెడ్ మీద ఇద్దరు ముగ్గురిని పడుకోబెట్టడం జరిగిందని, కొంతమంది రోగులను అయితే నేల పై ఉంచారని అలాంటి పరిస్థితి ఈసారి రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా అన్ని రకాల మందులను ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పని మొత్తం కూడా పూర్తి చేయాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఓపి కౌంటర్లను పెంచాలని అదేవిధంగా టెస్టులు రాత్రిపూట కూడా టెస్టు చేయాల్సిన అవసరం ఉంటుంది కావున టెస్టులకు బయటే రాయకుండా మొత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోనే టెస్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అన్ని రకాల మందులు ప్రభుత్వాసుపత్రిలోనే ఇవ్వాలని, సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా సరైన సమాధానం చెప్పి, వచ్చే రోగులకు సరైన వైద్యం అందించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సాంబశివరెడ్డి, 3 టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, జ్వాలా నరసింహారావు, ముజుమేల్ నిజాంపేట్ యాకూబ్, భూక్యా రవీందర్ నాయక్, శేఖర్ నాయక్, వల్లపు నాగేశ్వరావు, ఎండి రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కోర్టు ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేయాలి ▫ గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ**




**ఖమ్మం టౌన్, జులై 2 ప్రజా జ్యోతి:** వినోబా నవోదయ కాలనీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిగ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ డిమాండ్ చేశారు. నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలు గత ఏడేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ మొదలగు సమస్యలు పరిష్కరించమని ఉన్న ఉత్తర్వులను అమలు జరగనందున ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ వారి కార్యాలయంకు కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయాలనే అక్కడి ప్రజల అభిప్రాయం మేరకు వెళ్తే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. చట్ట పరిధిలో ఉన్న పోలీస్ వ్యవస్థకే తెలియాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కలెక్టర్ కు ప్రదర్శన రూపంగా వెళ్ళడానికి అనుమతి నిరాకరించడం పోలీస్ వైఖరి తీరు మార్చుకోవాలని అన్నారు. 3ఈ వ్యవస్థలో సామాన్య ప్రజలు తమ హక్కులను అడిగే స్వాతంత్ర్యం కూడా లేదా ? బాధలను పక్కకు నెట్టి వారి హక్కులను సాధించుటకై ప్రదర్శనగా వెళ్ళడానికి అనుమతి ఇవ్వక ఒక వైపు నీళ్ళు, కరెంట్ లేక పిల్లా పాపల కుటుంబాలతో నానా బాధలు పడుతూ గత ఏడేళ్లుగా చీకటిలో ఉంటూ తేళ్లనక , పాములనక కాలనీలో అన్నం తిని తినక జీవనం గడుపుతున్నామని అన్నారు. ఇంత దుర్భరమైన బ్రతుకులు ఈడుస్తున్న కాలనీ వాసుల స్థితిగతులను పట్టించుకోలేని ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా కాపాడుతుందని ఇలాంటి చర్యలను అనుసరించడం సరైనది కాదని వినోబా నవోదయ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించమని వినతి పత్రం అందజేయాలని ప్రజలు చేస్తున్న ప్రదర్శనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని మరియు సంబంధించిన అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ విసంస్థ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కొప్పెర వెంకన్న , గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ మంకిడి లింగరాజు , షేక్ అక్తర్ ఉన్నిషా బేగం , దంతోజు సంధ్య మరియు కాలనీ ప్రజలు పాల్గొని మాట్లాడారు.

# దొడ్డి కొమరయ్య వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**కారేపల్లి జులై2 ప్రజా జ్యోతి:** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తారీఖు ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు, అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్లను మంగళవారం సింగరేణి మండలం పేరుపల్లిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు . అనంతరం జరిగిన సదస్సులో మండల కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నాటి నైజాం నిరంకుశపు భూస్వామ్య, ధనస్వామ్య, వెట్టిచాకిరి నిర్మూలన కోసం, పటేల్ పట్వారీలా అరాచకపు పెత్తనాలకు దోపిడిలకు వ్యతిరేకంగా దున్నే వానికి భూమి కావాలని మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో, సాయుధ పోరాటమే సరైన మార్గమని ,రైతు కూలీలను అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాటంలో ముందుండి 1946వ సంవత్సరం జూలై 4న విశ్వ రాక్షసుడైన విసునూరు దేశ్ముఖ్ రామచంద్ర రెడ్డి భూస్వామి గుండాల కాల్పులలో దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని, ఆయన ఆశయాలను మనం కొనసాగిద్దాం అన్నారు. ఖమ్మంలో జరిగే ఆయన వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కే. శ్రీనివాసరెడ్డి, వై .జానకి,అలెం గురవయ్య, చంద్రయ్య కోటయ్య, నాగేశ్వరరావు, సంపత్ ,భైరమల లక్ష్మయ్య, అలెం సుగుణ, మంగమ్మ, బుర్రకోటక్క, వెంకన్న ,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది

- సుమారు 700కు పైగా గ్రామాల మీదుగా 1364 కిమీ పాదయాత్ర
- కీలకంగా మారిన బట్టి విక్రమార్క పాదయాత్ర

**ఖమ్మం ప్రతినిధి, జూలై 2 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో నాడు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క తన పాదయాత్రను మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి నుంచి ప్రారంభమైన పాదయాత్ర జులై 2న ఖమ్మం నగరంలో ముగిసింది. నాడు నిరాశలో నిండిన కాంగ్రెస్ పార్టీ కేడర్ లో భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొత్తంగా 109 రోజులు పాటు కొనసాగింది. సుమారు 700కు పైగా గ్రామాల మీదుగా భట్టి విక్రమార్క 1364 కిలోమీటర్లు నడిచారు. పాదయాత్ర మొత్తంగా 17 జిల్లాల్లో 36 నియోజకర్గాల మీదుగా కొనసాగింది. ఈ పాదయాత్రలో 100కు కార్నర్ మీటింగ్స్, మంచిర్యాల, జడ్చెర్ల, ఖమ్మంలలో భారీ బహిరంగ సభలు జరిగాయి. మంచిర్యాల సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఖమ్మం బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యతిథులుగా హాజరయ్యారు. అప్పటి వరకూ ఎవరూ వెళ్లడానికి సాహసించని మరుమూల గ్రామాలు, కొండల్లో, అడవుల్లో నివాసముండే ఆదివాసులు గూడాలు, గిరిజన తాండాల ప్రజలను భట్టి విక్రమార్క ఈ పాదయాత్రలో కలిసి... వారికి బాధలను కష్టాలను తెలుసుకోవడం విశేషం. ఈ పాదయాత్రలో ప్రధానంగా నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలను అర్పించిన అమరుల ఆశయాల గురించి అడుగడుగునా ప్రజలతో చర్చించడం.. వారినుంచి వచ్చిన సానుకూల స్పందన.. నిన్నటి శాసనసభ ఎన్నికల్లో ప్రస్ఫుటంగా కనిపించింది. గత ఏడాది డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో.. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సాగిన మొత్తం 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్



పార్టీ 26 చోట్ల ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ గెలుపులో భట్టి విక్రమార్క పాదయాత్ర ఎంత కీలకంగా మారిందో చెప్పేందుకో ఈ గణాంకాలే పెద్ద నిదర్శనం. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్క.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు గదులు ఇందిరమ్మ ఇల్లు, పోడు భూముల అంశం, ధరణి సమస్యలు, పేదలకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలండర్, ఆరోగ్య శ్రీ విస్తరణ సహా పలు అంశాలపై స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి అమలుకు చిత్తశుద్ధితో నేడు కృషి చేస్తున్నారు. ఏదేమైనా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఆశించినదానికంటే మెరుగైన ఫలితాలను సాధించి పెట్టింది.

## రైతు బాగుంటేనే దేశ ప్రగతి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 02 ప్రజా జ్యోతి:** రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథం లో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబీ నియోజకవర్గంలోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదనకు చెందారు వెంటనే రైతు తండ్రి పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లైన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని నామ ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటు గా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం చేయమని వేడుకున్న అతని విజ్ఞప్తి పట్ల కనుకరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్య కు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటం తో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో లో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## రైతే దేశానికి వెన్నుముక...ఎంఎల్ఏ.

**సత్తుపల్లి జూలై2 ప్రజా జ్యోతి ఆర్సి:** రైతే దేశానికి వెన్నుముక, రైతు క్షేమంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె అతిథి గా హాజరై నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేసిందని, ఈ మేరకు రైతులు దగ్గర సూచనలు, సలహాలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, రైతు అన్ని విధాల మంచిగా ఉంటేనే దేశ ఆర్థిక పరిస్థితి రైతుపై ఆధారపడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎటువంటి ఇబ్బంది కూడా పడకూడదని రైతు కోసం సీఎం రేవంత్ రెడ్డి రైతును ఆర్థికంగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క మనకు అండగావ్వున్నారు అని, ఎటువంటి సమస్యలున్న వారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను తీరుస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన రైతుల దగ్గర్నుంచి సూచనలు సలహాలు తీసుకున్నారు, రైతు భరోసా ఎట్లా ఇవ్వాలని దానిపై పలువురు సందేహాలను కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి సీఈవో వీరాస్వామి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఈ ఓ ఆశాజ్యోతి వెంకటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.






## చింతకాని తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన బిజెపి యువమోర్చా నాయకులు.

**చింతకాని జులై 2 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా యువమోర్చ అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గారి పిలుపు మేరకు చింతకాని మండల యువ మోర్చా అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చింతకాని మండల తాసిల్దార్ కార్యాలయం ముందుట నిరసన తెలియజేస్తూ నిరుద్యోగ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండా గోపి మాట్లాడుతూ గ్రూప్ వన్ గ్రూప్ టూ నియామకాలని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, నిరుద్యోగతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, .గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి ,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చ నాయకులు నాగచారి, అనబోతుల సురేష్, మండల యువమోర్చ ప్రధాన కార్యదర్శి సతీనపల్లి గోపి, గోదా మంగయ్య, విగ్నేష్, హరి, హేమంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల9న శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించాలి

- బంజారాల ఉత్సవాలను సెలువుల జాబితాలో చేర్చాలి
- లంబాడిల ఐక్యవేదిక(లైవ్ )పాలేరు అసెంబ్లీ సెక్రటరీగా బానోతు సుధీర్ కుమార్

**కూసుమంచి జులై 02 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గం, కూసుమంచి మండలం గోరిలపాడు తండా గ్రామానికి చెందిన లంబాడీల ఐక్యవేదిక (లైవ్ ) అసెంబ్లీ సెక్రటరీగా బానోతు సుధీర్ కుమార్ నియమితులయ్యారు. లంబాడిల ఐక్యవేదిక జాయింట్ సెక్రటరీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ యాదవ్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లు. లంబాడిల ఐక్యవేదిక (లైవ్) అసెంబ్లీ సెక్రటరీగా నియామకమైన బానోతు సుధీర్ కుమార్‌కు నీయమ్మక పత్రం అందజేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు. స్నేహితులు. బంధువులు. తోటి సహచరులు కుటుంబ సభ్యులు బానోతు సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బానోత్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ తనను నియమించిన రాజ్ కుమార్ జాదవ్, రమేష్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల విద్య.వైద్య. ఉద్యోగం రాజకీయ ఇతర అన్ని రంగాలలో శిఖరాలను అధిరోహించాలని. యువతను ప్రగతి చైతన్యం చేయడానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు.


LAMBADIS' IKYA VEDIKA (LIVE)
లంబాడీల ఐక్య వేదిక (లైవ్)
Reg. No. : 142/2018, (Voice of Gor Banjara)
State Chief Coordinator
Jadhav Ramesh Naik
RULE TELANGANA MOVEMENT (RTM)
For GORUR GOR VAT a direction of SADGURU SEVALAL MAHARAJ
APPOINTMENT LETTER
To,
BANOTH SUDHEER KUMAR NAIK
GORILLAPADU THANDA PANCHAYATH
KUSUMANCHI MANDAL
PALAIR ASSEMBLY
KHAMMAM DISTRICT
Subject:Appointment of:- LIVE ASSEMBLY SECRETARY
For:- PALAIR ASSEMBLY CONSTITUENCY
Iam here by inform you that you are appointed as :- LIVE ASSEMBLY SECRETARY



## విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



తిరుమలాయపాలెం, జులై 2, ప్రజా జ్యోతి : అన్నిటికంటే విద్య ముఖ్యమని,విద్యార్థిని, విద్యార్థులు మొదటనుంచే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హాజరత్ సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ అన్నారు. మంగళవారం మండలంలోని పాతర్లపాడు, గోల్ తండా, జింకలగూడెం, గోపాయిగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 116 మంది విద్యార్థిని,విద్యార్థులకు సుమారు 92.800 విలువచేసే స్కూల్ బ్యాగ్ లతోపాటు, నోట్ బుక్స్ కిట్లను మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ చైర్మన్ ఇమామ్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకొనే రోజుల్లో తన గ్రామంలో కనీసం పాఠశాల లేదని, నడుచుకుంటూ వేరే గ్రామంలోని పాఠశాలకు వెళ్లి కష్టపడి చదువుకున్నానని అన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేవని పిల్లలంతా కష్టపడి చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించి, తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. మరణించిన తన తండ్రి సయ్యద్ మదర్ సాహెబ్ పేరున చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి అనేక సేవ కార్యక్రమాలు అందిస్తున్నామని, అందులో భాగమే విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్ కిట్లను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సైదా, వీర రెడ్డి, నర్సయ్య గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాదయాత్ర చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

కల్లూరు జులై 02(ప్రజా జ్యోతి) : పట్టణంలోని ప్రముఖ మెడికల్ షాప్ ఎదరు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క గతంలో చేపట్టిన పాదయాత్ర సంవత్సరం పూర్తైన శుభ సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి ఆధ్వర్యంలో బారీకేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనుకూరి నర్సిరెడ్డి,మండల బీ సీ సెల్ అధ్యక్షులు గోను వెంకటకృష్ణ,నాయకులు యరమల నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్లు పట్ల కౌన్సిలర్ సురేష్ ఆగ్రహం

**ప్రభుత్వ భూములను ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు?**

**దిద్దుపుడి రిజిస్ట్రేషన్లు పై చర్యలు తీసుకోవాలి**

**రిజిస్ట్రేషన్లు కు కారకుడు ప్రభుత్వ ఉద్యోగి**

**విలేఖరులతో కౌన్సిలర్ సురేష్**



వైరా, జులై 02 (ప్రజా జ్యోతి): వైరా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో జరుగుతున్న తప్పుడు రిజిస్ట్రేషన్లు పై వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు దిద్దిపూడి కౌన్సిలర్ గుడిపుడి సురేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కౌన్సిలర్ గుడిపూడి సురేష్ మీడియాతో మాట్లాడుతూ దిద్దిపూడి గ్రామంలో ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగ వైరా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారని, రిజిస్ట్రార్ ఎలాంటి ఇంటి నెంబర్ ఉన్న మేము ఏదైనా రిజిస్ట్రేషన్ చేస్తాము, అది ప్రభుత్వ భూమి గానీ ఏ భూమేనా అని చెప్పడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. గ్రామంలో ఎలాంటి ధృవపత్రాలు లేకుండా ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై రిజిస్ట్రేషన్ చేసిన వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తా, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు మంత్రుల దృష్టికి కూడా ప్రభుత్వ భూముల తప్పుడు రిజిస్ట్రేషన్లు వ్యవహారం తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు కాపాడటానికి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తుంది. గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి ఈ భూముల రిజిస్ట్రేషన్ లో కీలకంగా వ్యవహరించాడని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకొని దిద్దిపూడి గ్రామంలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ పై చర్యలు తీసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్ లకు కేంద్రంగా పలుమార్లు పదే పదే తప్పులు చేస్తున్న డాక్యుమెంట్ రైటర్ ల పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని తప్పుడు రిజిస్ట్రేషన్ లకు చేస్తున్న అధికారులను కూడా సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సురేష్ అన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

**అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

కూసుమంచి జులై 02 ప్రజా జ్యోతి: అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ , ఇతర శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి నియోజక వర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎస్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిసి, పిఎంఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించా లన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13



ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హెూల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలి పారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారులకు అభయహస్తం అందించాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**మామిళ్లగూడెం,:** ఆదరణ కరువై, తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు అభయహస్తం అందించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఆపరేషన్ ముసాన్-10 కార్యక్రమంలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను తన కార్యాలయంలో సీపీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుంచి నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, ట్రాఫికింగ్ ద్వారా వివిధ వ్యవస్థల్లో బందీలైన వారిని గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చాలన్నారు. తల్లిదండ్రులు లేని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు తరలించి.. వారి బాధ్యతలను సంబంధిత విభాగాలకు అప్పగించనున్నట్లు తెలిపారు.గత ఏడాది నుంచి ఇప్పటివరకు 184 మంది చిన్నారులను రెస్క్యూ చేసి తల్లిదండ్రులకు అప్పగించినట్లు చెప్పారు. బాలల చేత వెట్టిచాకిరీ చేయిస్తున్న యజమానులపై 67 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామన్నారు. బాలలతో బలవంతంగా భిక్షాటన, వెట్టిచాకిరీ చేయించిన వారిపై కేసులు యథావిధిగా నమోదు చేయాలన్నారు. ఈ ఆపరేషన్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ విభాగం, కార్మిక శాఖ, కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ, లీగల్ సర్వీసెస్ అథారిటీ విభాగాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేశ్‌కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్ ఐ కామరాజు, ఎస్సైలు శ్రీకాంత్, సీసీఆర్‌బీ ఏఎస్సై జ్యోతి పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**ఖమ్మం ప్రతినిధి, జూలై 2 ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్టు పనులు వచ్చే ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం తిప్పిరెడ్డిగూడెం, దమ్మాయిగూడెం, బీరోలు, కూసుమంచి మండలం పోచారం, నర్సింహులగూడెం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులను తనిఖీలు చేశారు. పూర్తయిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆనాడు వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూ. 2500 కోట్ల అంచనాలతో సుమారు 2.75 లక్షల ఎకరాల సాగులోకి తేవాలని చేపట్టినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం పనులు చేపట్టి, 50 శాతం డబ్బులు ఖర్చు పెట్టగా, తదుపరి ప్రభుత్వం మారి, వచ్చిన గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో, ఆ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి, 18 వేల కోట్లకు అంచనాలు పెంచి, 8 వేల కోట్లు ఖర్చు పెట్టినను ఒక్క ఎకరానికి నీరందించలేదన్నారు. ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు, మొదటి లిఫ్ట్ వెట్ రన్ చేపట్టినట్లు, రెండో లిఫ్ట్ వెట్ రన్ అతిత్వరలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి ఎన్ఎస్పి కెనాల్ వరకు ఏన్కూరు దగ్గర రూ. 100 కోట్ల అంచనాలతో లింక్ కెనాల్ చేపట్టి, 1.52 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, అనేక మైనర్ సాగునీటి వనరుల స్థిరీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు నీటి నిల్వకై జలాశయం లేనందున, వ్యవసాయానికి పనికిరాని భూమిని గుర్తించి, 10-12 టీఎంసీ నీటి నిల్వకు ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ దిశగా అధికారులు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్నేరు నుండి ప్రతి సంవత్సరం 38-40 టీఎంసీల నీరు వృధాగా ప్రకాశం బ్యారేజి ద్వారా సముద్రంలో కలుస్తున్నట్లు, దీనికై 9.6 కి.మీ. కెనాల్ త్రవ్వి,గ్రావిటీ ద్వారా 35 టీఎంసీ ల నీరు పాలేరుకు వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఆర్థికంగా ఎంతమేర అవుతుందో ప్రణాళిక చేసి చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నట్లు, ఇంకా కొన్నిచోట్ల భూసేకరణ జరగాల్సి ఉందని, రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఎస్ఆర్ఎస్పి కి గత సంవత్సరం రైతుల నుండి భూమి తీసుకున్నగాని, నీరు ఇవ్వలేదని, ఈ సీజన్ లోనే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చివరి ఎకరాకు నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇర్రిగేషన్ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపేందర్ టింబర్ ట్రేడర్స్ ను ప్రారంభించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు

**ఖమ్మం జూలై 2 ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణంలో పటేల్ టింబర్ రోడ్డు మిర్చి మార్కెట్ రోడ్డుయందు నూతన ఉపేందర్ టింబర్ ట్రేడర్స్ ను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ శ్రేయోభిలాషులకు నాణ్యమైనవి అందించి వారి మననలు పొంది దినం దినం అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు . సందర్భంగా టింబర్ ప్రొప్రైటర్ పల్లి ఉపేంద్ర కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండల్ రఘు, ఎస్సీ సెల్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు తొంగర భాస్కర్, కుమ్మరి వెంకటేష్వర్లు, నద్దం బ్రమ్మం, తెల్దార్ పల్లి శ్రీనివాస్, వెంకట చారి, యర్ర నర్సింహారావు, కాలింగి దేవదానం, కుమ్మరి గోపి, ఆకుల నర్సింహారావు, సుధాకర్ రెడ్డి, అగ్రహారం రాము, కార్పెంటర్ సీతారాములు, ఎస్సీ అంబేద్కర్ సంఘం నాయకులు జాకోబు, చిరంజీవి, వడ్డీ వెంకట్ నారాయణ, రాము, మస్తాన్,



పారుపూర్ణచారీ, ఎమ్మెల్యే పార్టీ కోయిల శీను, మహబూబాద్ కాంగ్రెస్ లీడర్ సూర్యనారాయణ, అశోక్, కోటి, సత్యం తదితరులు పాల్గొన్నారు .

# కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు భారత రాష్ట్ర సమితి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏండ్లు, రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలకు చేరువ అవుతున్న సందర్భంగా దేశం సుసంపన్నంగా ఎదగడానికి తెలంగాణ ఎంతగానో దోహదపడిందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ 11నుంచి 5వ స్థానానికి రావడం అభినందనీయమన్నారు. త్వరలో ప్రవేశపెట్టనున్న జాతీయ బడ్జెట్ సకల జనులకు మేలు చేకూర్చే విధంగా ఉంటుందని గాఢంగా విశ్వసిస్తున్నానన్నారు. ఎగుమతులు 4రెట్లు, ఉద్యోగాలు 3రెట్లు,స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7.8 గిగావాట్ల నుంచి 19.3 గిగావాట్లకు పెరగడం జరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం అరిగోస పడిందని, తెలంగాణ ప్రజల జీవితాలు ఇంతేనా అనే దగ్గర నుంచి దేశంలోనే తెలంగాణ ప్రజల బాగు చూడండని అనే అంతగా కేసీఆర్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్ జిల్లాలోని కొంత భాగం సాగులోకి వచ్చేలా ప్రతిష్ఠాత్మకంగా సీతారామ ప్రాజెక్టు పనులను 90%పూర్తి చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ వారం కిందట విజయవంతమైందని, ఈ ప్రాజెక్టుతో సుమారు 11లక్షల ఎకరాల బీడు భూములు సాగులోకి రానున్నాయన్నారు. తొమ్మిదేళ్లలో ఉద్యోగాలు 2014లో 3లక్షల71వేల 774కాగా,2023లో 9లక్షల 5వేల715కు పెరిగాయని, ఉద్యోగాల పెరుగుదల 143%పెరిగాయనీ, ఫార్చ్యూన్ 500 కంపెనీలలో స్థానం పొందిన గూగుల్, అమెజాన్, ఆపిల్, ఫేస్బుక్,మెక్రోసాఫ్ట్ వంటి 20కిపైగా బహుళజాతి సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నాయన్నారు. రంగం అభివృద్ధితో దానిపై ఆధారపడిన ఇతర రంగాలు ఎంతగానో లాభపడ్డాయన్నారు. తెలంగాణలో వృద్ధి కారణంగా రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, వినోదం, రవాణా, లాజిస్టిక్ రంగాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాలని, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని, పక్కనే ఛత్తీస్గఢ్ రాష్ట్రం బైలదిల్ల గనుల నుంచి ఇనుప ఖనిజాన్ని కేటాయించాలని, వెంటనే మంజూరు చేయాలని కోరారు.